ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.08.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ నూతన క్రీడా విధానాన్ని తీసుకు వచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

2. రాష్ట్రంలో ప్రతి పేదవాడు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా , ప్రజా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు పెట్టిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

3. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి ప్రకటనలో వాగ్దానం చేసిన విధంగా బీసీలకు 42% కోటా ఇవ్వడం లేదని భారతీయ జనతా పార్టీ ఈరోజు ఆరోపించింది.

4. ప్రజా పాలనలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఒక్కొక్క నియోజక వర్గానికి రెండు వందల కోట్ల రూపయల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు.

**<u>CM SPORTS:</u>**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందనీ , జాతీయ అంతర్జాతీయ క్రీడా కారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లోని HICCలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి క్రీడా కాంక్లేవ్ లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 140 కోట్ల మంది జనాభా ఉన్న దేశం క్రీడల్లో ఒలింపిక్స్ లో 71 వ స్థానంలో ఉండటం శోచనీయమని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ , ప్రభుత్వం ప్రోత్సహించటానికే నూతన క్రీడల విధానాన్ని తీసుకు వచ్చినట్లు చెప్పారు. ప్రముఖ క్రీడాకారుల అనుభవాలు , ఆలోచనలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి అవకాశాలను స్థానికులకు మరింతగా అందేలా ప్రత్యేక రాష్ట్రాన్ని

ఏర్పాటుచేసుకున్నట్లు పేర్కొన్న ముఖ్యమంత్రి, క్రీడలను ప్రోత్సహించటానికి యాంగ్ ఇండియా విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో తర్ఫీదు కోసం పలు అకాడమీలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. యువతను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ క్రీడా విధానాన్ని ప్రవేశపెట్టామని క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి పేర్కొన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ మంత్రి దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నూతన క్రీడా విధానం అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

పిఎన్

**BHATTI:**

రాష్ట్రంలో ప్రతి పేదవాడు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా , ప్రజా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు పెట్టిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో రాజుగారి కోట దగ్గర ఏర్పాటుచేసిన నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. నూతన రేషన్ కార్డులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణాల పట్టాలు , షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. రూ. 65.67 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచాం, ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 200 కోట్ల సార్లు ఉచితంగా ప్రయాణం చేశారని ఈ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం 6680 కోట్లు మహిళల పక్షాన ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు కాల్వ ద్వారా కృష్ణా జలాలను

ఇప్పటికే భారీగా తరలించుకుపోతున్నదని , పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణతో మన ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరగనుందని , శ్రీశైలం రిజర్వాయర్ లోని నీళ్లు రెండు మూడు నెలల్లోనూ ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**KISHAN REDDY:**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రాష్ట్రంలో రైతుల అకౌంట్ లో ప్రతి 4 నెలలకు ఓసారి రెండు వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం జమ చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈరోజు దేశవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 20,500 కోట్లు జమ చేసిన సందర్భంగా యాచారం మండలంలో జరిగిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యూరియా బస్తాకు రూ. 2,236 సబ్సిడీ అందిస్తోందని, ప్రతి DAP బస్తాకు రూ. 2,422 సబ్సిడీ ఇస్తోందని చెప్తూ కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఎరువులపై ధరల భారం లేకుండా రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారిని ఆదుకుంటోందని చెప్పారు.

బైట్ .. కిషన్ రెడ్డి

పిఎన్

**MULUGU:**

రైతులకు సౌకర్యాలు , గౌరవం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా , మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్హర్ మండలంలో తాడిచర్ల ప్రధాన కేంద్రంగా ఉందని , ఈ గ్రామంలో రైతుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం

ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందిని పేర్కొన్నారు. సహకార సంఘం కార్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు బ్యాంకు సేవలు , వ్యవసాయ రుణాలు మంజూరు సులభతరం అవుతుందన్నారు.

పిటిసి, ములుగు

BREAK

**BJP DHARNA:**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి ప్రకటనలో వాగ్దానం చేసిన విధంగా బీసీలకు 42% కోట ఇవ్వడం లేదని భారతీయ జనతా పార్టీ ఈరోజు ఆరోపించింది హైదరాబాదులోని ధర్నా చౌక్ లో నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పై జరిపిన సర్వే సమగ్రంగా లేదని బీసీలకు మాత్రమే ప్రభుత్వం 42% రిజర్వేషన్ ఇవ్వాలని ఆర్థికంగా వెనుకబడిన తరగతులు ఇంకే ఇతర వర్గాన్ని చేర్చరాదని ఆయన డిమాండ్ చేశారు. బీసీలందరూ సమైక్యంగా ఉండి అధికార కాంగ్రెస్ పార్టీకి పాఠం నేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. తన పాలనలో బిసి శాతం 23 శాతానికి తక్కువ అయినా టిఆర్ఎస్ ఓబీసీల గురించి మాట్లాడే నైతిక హక్కులు పోయిందని బిజెపి నాయకుడు పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ హైదరాబాద్ ఇందిరాపార్క్ లో బిజెపి నిర్వహించిన ఓబీసి మహాధర్నాలో మాట్లాడుతూ విమర్శించారు.

ఎం.ఎస్.ఎల్

**SCHOOL VIVEK:**

పేద ప్రజలకు ఉచితంగా విద్య ,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం,

రామకృష్ణాపూర్ కాకతీయ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనా న్ని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ... మాట్లాడుతూ ప్రజా పాలనలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఒక్కొక్క నియోజక వర్గానికి రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు. బొగ్గు గనిలో సరియైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని రాష్ట్ర కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి KK 5 లో గనిలో విధులు నిర్వర్తించే రాచపల్లి శ్రావణ్ కుమార్ ప్రమాదవశాత్తు గని ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పిటిసి, మంచిర్యాల

**JANGAON:**

దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులు , ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేషన్ జాయింట్ సెక్రెటరీ పడంలాల్ నెగి అన్నారు. ఈరోజు ఆయన కేంద్ర ప్రభుత్వం ప్రతినిధిగా ఢిల్లీ నుంచి జనగామ కలెక్టరేట్లో దేవాదుల ప్రాజెక్ట్ పనుల పురోగతి ని తెలుసుకున్నారు.

పిటిసి, జనగాం

**MOU:**

తెలంగాణ ప్రభుత్వం భారత్ మాజీ క్రికెటర్ tenvic సంస్థ వ్యవస్థాపకుడు అనిల్ తో విద్యా క్రీడా శాస్త్రం క్రీడా ప్రతి గుర్తింపుకు సంబంధించిన ఒక కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు సంబంధించి ఒక అవగాహన పత్రంపై సంతకాలు చేసింది అనిల్ కుంబ్లే తెలంగాణ క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జయశంకర్ సమక్షంలో ఈ అవగాహన పత్రం పై సంతకాలు జరిగాయి.

పిఎస్

**జేపీ నడ్డా – అవయవదానం**

ఒకే ఏడాదిలో 18 వేల తొమ్మిది వందల అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేయడం ద్వారా మన దేశం ఒక కీలకమైన మైలురాయిని అధిగమించిందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా చెప్పారు న్యూఢిల్లీలో 15వ అవయవ దాన దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మంత్రి 2023లో మూడు లక్షల మందికి పైగా జాతీయ అవయవ టిష్యూ మార్పిడి సంస్థ ద్వారా అవయవదానానికి వాగ్దానం చేశారని చెప్పారు

ఎస్.ఎస్.డి

SHRC:

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో సరస్వతీ నగర్ పార్కు వద్ద విద్యుత్ వైరు తాకి పదేళ్ల బి శ్రేయన్ అనే బాలుడు మరణించిన సంఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది జూన్ 4వ తేదీన రోడ్డు పక్కన 160 కిలో వాట్ల ట్రాన్స్ఫార్మర్ నుంచి షాక్ తగిలి ఈ బాలుడు మరణించినట్లు డాక్టర్ జస్టిస్ షమీం అక్కర్ అధ్యక్షతన గల మానవ హక్కుల కమిషన్ గుర్తించింది కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఆదర్శించింది.

PN

**WEATHER:**

రానున్న 48 గంటల్లో తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షం ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలుల మీ స్థాయిని కూడా వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో తెలియచేసింది.

పిఎస్

**KALESWARAM:**

కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. జనహిత పాదయాత్రలో భాగంగా సంగారెడ్డి జిల్లా సంగుపేటలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడాతూ కెసిఆర్ కమిషన్ల కోసమే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని పీ సీ గోష్ కమిషన్ తేల్చిందని అన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**PINGALI:**

పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు మన దేశానికి త్రివర్ణ పతాకాన్ని ఇచ్చినందుకు వెంకయ్యను భారతదేశం కృతజ్ఞతతో స్మరించుకుంటుందని ప్రధానమంత్రి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా ఉద్యమాన్ని మరింతగా బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరూ ఇంటివద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని మోడీ పిలుపునిచ్చారు.

NSD

**వికారాబాద్ జిల్లా కొడంగల్**

100 కోట్ల రూపాయల వ్యయంతో దేవాలయ పునరాభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావ్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ధార్మిక

సలహాదారులు గోవింద్ హరిలతో కలిసి రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ కొడంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ...

**బైట్ .. శైలజ రామయ్యార్**

**పిటిసి, వికారాబాద్**



**ANIL KUMBLE:** The Government of Telangana has signed a Memorandum of Understanding (MoU) with former Indian cricketer and TENVIC founder Anil Kumble to create a structured framework combining academics, sports science, and sports talent identification. The MoU was signed in the presence of Anil Kumble, Sports Minister of Telangana, Vakiti Srihari, SATG Chairman, Shivasena Reddy, Jayesh Ranjan, Special Chief Secretary, Sports along with other senior officials. Sports Minister Vakiti Srihari said the programme aligns with Chief Minister Revanth Reddy's vision of making sports and education key drivers for youth development in the State. The Minister said this collaboration will help identify and nurture sporting talent while ensuring students balance academics with sports and sports science, according to the press release.PN 11

**TGHRC :** The Telangana Human Rights Commission (TGHRC), chaired by Dr. Justice Shameem Akther, has taken a serious note of the death of a 10-year-old Master B. Shreyan at Saraswathi Nagar Park in Jadcherla, caused due to an unprotected 160KV roadside transformer on June 4. Despite earlier incidents where a cow and a stray dog died at the same spot, authorities failed to act. In its order, the Commission held TG Transco vicariously liable and recommended 5 lakh rupees compensation to the bereaved parents.PN 7

**ETELA :** BJP leader and MP Etela Rajender critised BRS party as the BC percentage has come down to 23% during the BRS regime in the State and that the party has no moral right to talk about the OBCs. Etela was speaking at the OBC Mahadharna organized by the BJP at Indira Park today. He said many aspects were announced in Kamareddy's BC declaration by the Congress Party and promised to implement it. Etela Rajender said Congress Party is continuously deceiving BCs in the name of reservations and added it's been 20 months now in Government and questioned Chief Minister Revanth Reddy for failing to implement promises. He want Revanth Reddy to stop conspiring to cheat BCs. DESK 9

**NITIN GADKARI**: Union Minister for Road Transport and Highways Nitin Gadkari offered prayers to Lord Venkateswara on Tirumala in Andhra Pradesh today. On his arrival, Union Minister was accorded a grand reception by TTD Additional EO Venkaiah Chowdary and temple priests escorted him to the sanctum

sanctorum. After darshan, Gadkari was offered Vedasirvachanam by Vedic pundits at Ranganayakula Mandapam inside temple complex. DESK 6



**PM-PINGALI**: Prime Minister Narendra Modi today paid tributes to Late Pingali Venkayya on his birth anniversary. In a social media post, Modi said. Venkayya is remembered for his role in giving India the Tricolour flag, the pride of the country. The Prime Minister urged the countrymen to strengthen Har Ghar Tiranga movement by flying the Tricolor and also asked the citizens to upload their selfie or photos on . NSD 6

**REV.DAY PM-KISAN:** Prime Minister Narendra Modi released 20th installment of Kisan Samman Nidhi and transferred 20,500 crore rupees directly to the bank accounts of over 9 crore 70 lakh farmers across the country from Varanasi in Uttar Pradesh today. The Prime Minister also laid the foundation stone and inaugurated 52 development projects worth 2200 crore rupees. Addressing the gathering, Prime Minister Narendra Modi said that this is New India. During Operation Sindoor, the entire world saw the power of self-reliant India. He said that PM Kissan Samman Nidhi is an example of government commitment towards farmers welfare. He said that our government has worked with full force to solve every problem of the farmers in the last decade. The Prime MInister informed that the government has also launched a new scheme, PM Dhan Dhanya Yojna, for farmers and 24000 crore rupees will be spent under this scheme. NSD 12

**ORGAN DAY**: Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda today said last year the country achieved a remarkable milestone by performing nearly 18 thousand 900 transplants, highest in a single year. Addressing 15th Organ Donation Day in New Delhi, the Minister said in 2023 more than three lakh citizens pledged to donate organs through National Organ and Tissue Transplant Organisation. The Minister also underscored that India ranks third globally in organ transplantation. **(BYTE- NADDA)**During the event, the Minister felicitated families of various organ donors and recipients of different organs. NSD 8

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at ISOLATED places over Telangana in next 48 hours. The meteorological department said in its daily weather report said Strong surface winds very likely to prevail at isolated places in ALL districts of Telangana. PN 4



**CABINET:** A cabinet meeting of the Telangana government will be held on Monday afternoon. The meeting will be held at the Secretariat in Hyderabad .The

upcoming cabinet meeting will be held at 2:00 p.m. An order to this effect was issued by State chief secretary Rama Krishna Rao. In the previous cabinet meeting held on July 28, the State government took some major decisions regarding 42 percent reservation for backward classes in coming local body elections and on the subject of admissions for native students to study MBBS in the State. PN

**EC:** Election Commission of India has decided to double the annual remuneration for BLOs ( Booth Level Officers) and also enhanced the remuneration of BLO Supervisors involved in the preparation and revision of electoral rolls. The Commission also decides to give honorarium to ERO & AEROs, the ECI said in a release today. The Commission in its release said electoral roll machinery including BLO Supervisors and Booth Level Officers (BLOs), do a lot of hard work and play a pivotal role in preparation of impartial and transparent electoral rolls.. Also, honorarium has been provided for EROs and AEROs for the first time.

**BJP PROTEST:** BJP today launched protest at the Dharna Chowk in Hyderabad alleging that State government is not providing BCs 42 per cent quota as announced in Kamareddy declaration of the Congress party. Speaking at the protest meeting, Union Coal Mines Minister Kishan Reddy alleged that the survey held by the State Government on BC caste survey was not comprehensive. He demanded government to give 42 per cent quota to only BCs and not to include any other community in the name of Economically Backward Classes. He also demanded the State government to fulfill the assurances given to the BCs. He called upon BCs to be united and teach a lesson to the ruling congress party and assure BCs all support. ---MSL

**JAGADISH:** Former minister and BRS MLA G Jagadish Reddy accused Congress Government of financial mismanagement and governance failures. Addressing a news conference at Telangana Bhavan on Saturday, he alleged that Revanth Reddy's frequent Delhi visits — over 50 in 20 months, compared to former Chief Minister Chandrashekhar Rao's 10 in a decade, yielded no benefits for Telangana. He accused State government of spending 5 lakh crore rupees including 2 lakh rupees crore in loans, turning Telangana into an "ATM" for Congress. DESK



**ADD BJP PROTEST** : State BJP president N Ramchander Rao accused Congress government in the State of attempting "to defame the BJP and the Centre" by staging a protest at Jantar Mantar in New Delhi on August 6 over the issue of Backward Class quota bills.

**HEADLINES:**

1. Prime Minister Narendra Modi releases 20th installment of Kisan Samman Nidhi and transfers 20,500 crore rupees to bank accounts of over 9 crore 70 lakh farmers across the country today.
2. State cabinet meeting will be held on Monday afternoon.
3. BJP holds at the Dharna Chowk in Hyderabad for not providing BCs 42 per cent quota as announced in Kamareddy declaration by the Congress party.
4. The Telangana Government signs a Memorandum of Understanding (MoU) with former Indian cricketer and TENVIC founder Anil Kumble to create a framework combining academics and sports science and sports talent identification.

**ORDER :**

PM- KISAN – CABINET – BJP PROTEST – ADD BJP PROTEST – ETELA – EC // **BREAK** // PM – PINGALI – ORGAN DAY – ANIL KUMBLE – TGHRC – WEATHER – NITHIN GADKARI – OTHER ITEMS IF ANY